



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 23 అక్టోబర్ 2025

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# పటిష్ట కార్యాచరణ అమలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-పట్టణాలలో ప్రధాన రోడ్ల గుంతలను పూడ్చి వేయాలి
-వైరాలో రోడ్డుపై సీవరేజి రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి
-పాఠశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు
-ప్రమాదాల నియంత్రణకు ఎన్.హెచ్. పై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి
-8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్



రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో స్థానిక మున్సిపాలిటీలు బాధ్యతలు తీసుకొని రోడ్ల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి రోడ్ల గుంతలను పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. రోడ్ల గుంతలు పూడ్చివేత నాణ్యతతో జరగాలని, సాంకేతిక విలువను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. కల్లూరు, వైరా, సతుపల్లి, మధిర, ఏదులాపురం మున్సిపాలిటీల పరిధిలో ప్రధాన రోడ్లపై ఉన్న గుంతలను గుర్తించి 15 రోజులలో వాటిని పూడ్చి వేయాలని కలెక్టర్ ఆదేశించారు.నేషనల్ హైవే 365బిబి ఖమ్మం నగరానికి బైపాస్ సెక్షన్ గా ఉంటుందని, ఖమ్మం బైపాస్ వద్ద మరమ్మత్తు పనులు చేపట్టాలని, అక్కడ రోడ్డు భద్రత ప్రమాణాల క్రింద రంబుల్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్, స్పీడ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అక్కడ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం -కోదాడ, వరంగల్ జంక్షన్ పరిధిలో ఉన్న స్ట్రెచ్ ను ఆర్ అండ్ బీ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వైరా లో ఒక అపార్ట్ మెంట్ రోడ్డుపై సివరేజి వదలడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవు తున్నాయని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత యాజమాన్యాలకు నోటీస్ జారీ చేయాలని, 15 రోజులలో అక్కడ యాజమాన్యం సొంత డబ్బులతో

2లో

# ఖాకీ పోలీస్... ఖలేజా పోలీస్

-శాంతిభద్రతలలో సపరేట్ రూట్
-క్రమశిక్షణలో కాఠిన్యుడు,-సమాజ శ్రేయస్సులో కారుణ్యుడు,
-అక్రమార్కుల పాలిట అంకుశం,-అందరి క్షేమమే తన అభిమతం





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** కాలరాత్రులైనా,కరకు ఎండలైన,జోరు వానలైన,హోరు తుఫానులైన ఆపద వస్తే ఏ మతం వారైనా తమకు సమ్మతమే అంటూ.. అందరి క్షేమమే తమ అభిమతం అంటూ బంధుప్రీతి లేకుండా భావజన కీర్తి ఆశించకు ఒడా, కుటుంబంతో కలిసి జరుపుకునే పండు గలను ,పబ్బాలను సైతం త్యజించి,టైం తో కానీ,ఏరియాతో కానీ ని పని లేకుండా డేంజర్ అని తెలిస్తే చాలు చేతిలో లాటి, పాకెట్లో గన్ను,నెత్తిన టోపీ, ఒంటి మీద ఖాకీ దుస్తులతో మేమున్నా మంటూ పరుగున వచ్చి ఆపదకు అడ్డుగా నిలబడి సామాజిక భద్రతకు భరోసా కల్పించేవాడే పోలీస్.ప్రపంచమ ంతా నిద్రలో ఉన్నప్పుడు కూడా పోలీసు వ్యవస్థ మాత్రం మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. అటువంటి వ్యవస్థలో గత కొన్ని సంవత్సరాలు నుండి ఆర్థిక,రాజకీయజోక్యం పెరగటంతో తల్లాడ మండలం దాడులకు అడ్డాగా మారి ఎవరు ఎక్కువ భరణం చెల్లించుకుంటే వారిదే కరెక్ట్ అనే వ్యవస్థ నడుస్తున్న తరుణంలో "సత్యమేవ జయతే" అనేది నినాదమే కాదు తమ విధి విధానం అంటూ ప్రజారక్షణ తన ధ్యేయమంటూ,సామాన్యుల నుండి సంపన్నుల వరకు అందరికీ ఒకటే చట్టం అంటూ అజాతశత్రువుల నుండి

2లో

చలో
హైదరాబాద్ కార్యక్రమాన్ని
విజయవంతం చేయండి



5లో

## మూడు ఇసుక టిప్పర్లు పట్టివేత





2లో

# లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

-పోలీసుల సేవలు మరువ లేనివి
-శాంతి భద్రతల సంరక్షణలో పోలీసులు పాత్ర కీలకం
-డాక్టర్ కాపమురళీకృష్ణ



**వైర సూర్య ఆర్సీః** శాంతి భద్రత సంరక్షణలో పోలీసులు పాత్ర కీలకమని పోలీసుల సేవలు మరువలేనివని ఫాస్ట్ జిల్లా గవర్నర్ లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ అన్నారు. వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి రాజకీయ పార్టీ నాయకులు లయన్స్ క్లబ్ సభ్యులు యువత మరియు పోలీస్ సిబ్బంది జర్నలిస్టులు తో కలిసి పోలీస్ స్టేషన్ నుంచి రింగ్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం డాక్టర్ కాప మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ విపత్కర సమయంలో మొట్టమొదటిగా స్పందించేది పోలీసులు మాత్రమేనని పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని అన్న పోలీసుల సహకారం మరువలేనిదని ప్రతి పౌరుడు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలని అన్నారు పోలీసులు ప్రతిరోజు వారి కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తూ మనకోసం విధులు నిర్వహిస్తున్నారని వారి పట్ల మనం నిరంతరం గౌరవభావంతో ఉండాలని అన్నారు పోలీసు అమరవీరుల కుటుంబాలకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. 1959 అక్టోబర్ 21వ తేదీన లడక్ ప్రాంతంలో

2లో

## సరిహద్దు చెక్ పోస్టులకు "చెక్"...







2లో

# ప్రముఖ జెన్ ట్రీ కంపెనికీ యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రముఖ ఐ.టి. రంగ సంస్థ జెన్ ట్రీ లాబ్స్ కు తమ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ నెలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు గాను బుధవారం ఆఫర్ లెటర్స్ అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని శాసించే స్థాయిలో ఉందని, ఐ.టి. రంగ నిపుణులకు మంచి ఆదరణ ఉందని అభిప్రాయ పడ్డారు. ఎంపికైన విద్యార్థులు నిరం తరం నైపుణ్యాభివృద్ధి చెందాలని సూచించారు.అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతున్న జెన్ ట్రీ ల్యాబ్స్ లో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం తమకు గర్వ కారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఇంటర్న్ ఇంజనీర్ ఉద్యోగాలకు గాను నిర్వహించిన వివిధ దశల ఎంపికలలో జెన్ ట్రీ లాబ్స్ కు ఇద్దరు ఉద్యోగాలు సాధించారని, ఎంపికైన విద్యార్థులకు శిక్షణ అనంతరం 2.2 నుండి 3.6 లక్షలు వార్షిక ఆధాయంగా లభిస్తుందని తెలిపారు. క్వాల్ కామ్, డెల్, మోటోరోలా, ఇంటెల్, ఫోర్డ్ వంటి అంతర్జాతీయ సంస్థలకు క్లయింట్ గ ఉన్న జెన్ ట్రీ ల్యాబ్స్ కు తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం అటానమస్ గా తమకు తగిన గుర్తింపును తెచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన జెన్ ట్రీ ల్యాబ్స్ హెచ్.ఆర్. పి. నరేంద్ర తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా. జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టికి సన్మానం:



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నూతనంగా ఎన్నికైన శెట్టి రంగారావును కలిసి సన్మానం చేసి అభినందించిన జిల్లా పోలీసు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు సూరంశెట్టి శ్రీనివాసరావు.. రానున్న కాలంలో సంఘ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు

## శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం బ్రాంచ్‌లో Smart Living Programలో భాగంగా మెగా డెంటల్ క్యాంప్










**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

శ్రీ చైతన్య స్కూల్, మామిల్ల గూడెం బ్రాంచ్‌లో Smart Living Programలో భాగంగా మమతా డెంటల్ హాస్పిటల్ సహకారంతో మెగా డెంటల్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల్లో దంత ఆరోగ్యంపై అవగాహన కల్పించడం. మమతా డెంటల్ హాస్పిటల్‌కు చెందిన వైద్యుల బృందం ప్రతి విద్యార్థికి దంత పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందించారు. వైద్యులు విద్యార్థులకు సరైన పళ్ల తోమే విధానం, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు, మరియు దంత సమస్యలను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా స్పందించారు. పాఠశాల యాజమాన్యం తరఫున మమతా డెంటల్ హాస్పిటల్ వైద్య బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ఎకడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ ఉమా, ప్రైమరీ ఇన్చార్జి రేణుక విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# మోదుగు గోవిందరావుకు మార్పు స్వచ్ఛంధ సంస్థ చేయూత



**వైరా సూర్య ఆర్సీ:**

మార్పు స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి కళాకారుడు మోదుగు గోవిందరావుకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మోదుగు గోవిందరావుకు ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి ఎడమ చేయి మూడు చోట్ల విరిగింది. ఆపరేషన్ చేసి రాడ్లు వేసినారు. మోదుగు గోవిందరావు అమ్మ మోదుగు శుక్కమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మంచం నుంచి లేవలెని పరిస్థితిలో ఉన్నది. వైద్య ఖర్చులను, కుటుంబ పోషణకు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయం తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత బుధవారం మోదుగు గోవిందరావు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగ పడుతుందని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి మోదుగు గోవిందరావుకు సహాయం చేయాలని కోరారు. అనంతరం ప్రజా కళాకారుడు మోదుగు గోవిందరావు అమ్మ పాట పాడి మార్పు స్వచ్ఛంధ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల మోహనరావు, తూము సుధాకర్, బాజోజు రమణ, షేక్.మజీద్, మహ్మద్ రఫీ, షేక్ మజీద్ బీ, షేక్ షైనాబీ, షేక్ రెహానా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరివారం ఇవ్వాలి

## -సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్



**వైరా సూర్య ఆర్సీ:-**

వైరా మండలంలో సాగుచేసిన పంటలైన పెసర,మినుము ప్రత్తి, వరి పంటలు గత నెల రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు తీవ్ర నష్టం జరిగిందని పంట నష్టం జరిగిన ప్రతి పంటకు ప్రతి ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరా సిపిఎం ఆఫీస్ బోడెపుడి భవనం నందు వైరా రూరల్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ముఖ్యుల సమావేశం సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ మండలంలో రైతులు వేసిన పంటలు పెసర మినుము పంటలో వర్షాలకు తీవ్ర నష్టం జరిగిందని అదేవిధంగా ప్రతి పంటకు వైరస్ కి ప్రతి దిగుబడులు రాని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అరకొరగా వచ్చిన ప్రతి ఇప్పుడు దేశ తీసే దశలో ఉందని గత నెలలో నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రతి పంటకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బావు లు, బొర్ల కింద వేసిన వరి పంట కోత దశలోకి వచ్చిందని వర్షాలకు వరి పంట కూడా నష్టం జరిగింది అని అన్నారు. దెబ్బతిన్న పంటలను ప్రభుత్వ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి దెబ్బతిన్న పంటలకు నష్ట పరివారం వెంటనే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇవ్వని పక్షంలో రైతులను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్,సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు,మండల కమిటీ సభ్యులు సుధాకర్, కిలారి శ్రీనివాసరావు మేడా షరాబంది, బాజోజు రమణ తదితరులు పాల్గొన్నారు

# ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నగరంలోని బైపాస్ రోడ్డు సమీపంలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) వద్ద ధాన్యం లారీలు రహదారి ఇరువైపులా నిలపడంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడి స్కూల్ బస్సులు, ఆటోలు, పాదచారులు, ద్విచక్ర వాహనాలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు నియంత్రణ చర్యలు చెపట్టారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. లారీల వల్ల వాహనాలు కదలలేని పరిస్థితి నెలకొందని పలువురు ఫిర్యాదు చేయడంతో లారీలను రోడ్లపై పెట్టకుండా చర్యలు తీసుకున్నారు.

# హ్యూమన్ రైట్స్ సొసైటీ కామేపల్లి మండల అధ్యక్షునిగా మానుకొండ ఆనందరావు నియామకం

## -గుర్తింపు కార్డు అందజేసిన ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్



**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్.**

కామేపల్లి మండల పరిధిలో గల సాతానుగూడెం గ్రామానికి చెందిన మానుకొండ ఆనందరావు ని బహుజన అభ్యుదయ సేవా సమితి అనుబంధ సంస్థ అయిన హ్యూమన్ రైట్స్ సొసైటీ కామేపల్లి మండల అధ్యక్షునిగా నియమించడం జరిగింది. హ్యూమన్ రైట్స్ సొసైటీ గుర్తింపు కార్డుని కామేపల్లి ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మానవ హక్కులు- చట్టాలపై అవగాహన కల్పిస్తున్న మీకు నా సహకారం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన సంస్థ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, మణిలకు కృతజ్ఞతలు తెలియజేసారు.సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు నా వంతుగా మానవ హక్కులు - చట్టాలపై అవగాహన కల్పించుటకై కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం,జాతీయ అధ్యక్షులు, లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేంద్రనాథ్,నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు గోగుల వెంకటేశ్వరావు, సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పల్లిపాము డానియల్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్, తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబు పాల్గొన్నారు.

---

## కూసుమంచి మండలంలో వివిధ కారణాలతో

# మరణించిన 40 కుటుంబాలకి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందజేత

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**

మండలంలోని ,మునిగేపల్లి,అగ్రహారం, నేలపట్ల ,గట్టుసింగారం ,రాజుపేట,,నాయకన్ గూడెం,పాలేరు,బోజ్యతండా ,కూసుమంచి, గంగబండ తండా,బొడమీడ తండా, జీళ్ళచేరువు, చింతల.తండా,కొత్త తండా, చేగొమ్మ, ముత్యాల గూడెం, పోచారం, బోడియ తండా , పుర్యాతండా,చింతాల తండా, గ్రామాల్లో వివిధ అనారోగ్య కారణాలతో మరణించిన 40 కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద 10,000/వేల రూపాయలు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది... ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ సహాయం మానవతా మన్ననుకు మారుపేరుగా నిలుస్తుంది అని స్థానికులు తెలిపారు బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు, మరియు %జణజ% చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి కూసుమంచి మండల నాయకులు మదాసు ఉపేందర్,చాట్ల పరుశు రాం,కొండా శ్రీనివాస్, సోషల్ మీడియా బోయిన సాయి, ఆ గ్రామ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.....



# మా భూముల మాకే కావాలి

**- దేవుని పేరుతో జీవనోపాధి భూములు లాక్కోవడం అన్యాయం**

**- బలవంతంగా భూములు లాక్కుంటే మాకు చావే శరణ్యం**

**- విలేకరుల సమావేశంలో ఖమ్మం 15వ డివిజన్ అల్లిపురం దళిత రైతుల ఆవేదన**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

మా భూములు మాకే కావాలని, జీవనోపాధితో పాటు పిల్లల చదువుకు ఉపయోగపడుతున్న భూములను దేవుని ఆలయం పేరుతో బలవంతంగా లాక్కోవటం సరైంది కాదని ఖమ్మం అర్బన్, దంసలాపురం రెవిన్యూ, 15వ డివిజన్ అల్లిపురంకు చెందిన దళిత రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ ధంసలాపురం రెవెన్యూ అల్లిపురం 15వ డివిజన్లోని సర్వే నెంబర్ 408 లో 15 ఎకరాల భూమిని వారసత్వంగా 12 మంది దళిత రైతులు సాగు చేసుకుంటున్నామన్నారు. పేద, అణగారిన దళిత వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం గత 60 సంవత్సరాల క్రితం భూమిలేని నిరుపేదలకు భూములను కేటాయించిందని, వారసత్వంగా వస్తున్న ఆ భూములకు పట్టా, పాస్ పుస్తకాలు కూడా ప్రభుత్వం కేటాయించిందని తెలియజేశారు. అట్టి భూమి తప్ప మాకు వేరే భూమి లేదన్నారు. వారసత్వంగా ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధితో పాటు పిల్లలను చదివించుకుంటున్నామని అన్నారు. తిరుమల తిరుపతి దేవాలయం పేరుతో సాగు చేసుకుంటున్న మా భూములను స్థానిక ప్రజా ప్రతినిధులు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వైఖరిని మార్చుకొని దళితుల అభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. సాగు చేసుకుంటున్న మా భూములను బలవంతంగా లాక్కుంటే మాకు చావే చరణ్యం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో గద్దల రాంబాబు, గద్దల వెంకటరమణ, కొండ అమేల్యమ్మ, బర్ల రవి, బర్ల ఫ్రాన్సిస్, జొన్నలగడ్డ లలిత, ఆమడాల రోజమ్మ బర్ల కోటేష్, షేక్ మీరాబి, మద్దె పుల్లమ్మ, పి లలితమ్మ, గొర్రెముచ్చు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

---

# కొడవల్ల. నాగమణి కుటుంబానికి అండగా -భూక్యా సురేష్ నాయక్

## -ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ కి చెందిన కొడవల్ల. నాగమణి కాన్సర్ కాం´ణంగా ఇటీవల అకాల మరణం చెందారు.అట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ దృష్టికి తీసుకు వెళ్ళగా వారి స్వగృహం ఇందిరమ్మ కాలనీ నందు వెల్లి అర క్వింటా బియ్యం అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, శ్రీను, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష విలువ గల గంజాయి పట్టివేత.. నిందితులను రిమాండ్‌కు తరలింపు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ పోలీ సులు లక్ష విలువ గంజాయిని పట్టుకు న్నారు. సీఐ ముష్క రాజు తెలిపిన వివరాల ప్రకారం.. రూరల్ మండలం కస్నాతండా గ్రామానికి చెందిన వాంకుడోత్ వినోద్, రంగారెడ్డి జిల్లా కొత్తపేటకు చెందిన వస్కల్ రాజు, హైద్రాబాద్ ఎల్బీ నగర్కు చెందిన గొడ్డెమల్ల సాయిరాం, మహబుబాద్ జిల్లా డోర్నక్ మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన భూక్యా రోహిత్లు రూరల్ మండలం ఖమ్మం%-%మహబుబాద్ హైవే పక్కన రూరల్ మండలం కస్నాతండా వై జంక్షన్ వద్ద పై నలుగురు మందు తాగుతూ రూరల్ పోలీసులకు పట్టుబడ్డారు. భూక్యా రోహిత్ పారిపోగా మిగిలిన వారిని చెక్ చేయగా వారి వద్ద నుంచి రెండు కేజీల గంజాయి, మూడు సెల్ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు లక్ష వరకు ఉంటుందని సీఐ తెలిపారు. గంజాయిని ఒరిస్సా లోని మల్కనగిరి ప్రాంతం నుంచి తీసుకొచ్చి డోర్నకల్ మీదుగా హైదరాబాద్లో విక్రయిస్తారు. పంచనామా నిర్వహించి తదుపరి చర్య నిమిత్తము కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు రూరల్ సీఐ తెలిపారు.



# రైతులు దళారులకు దాన్యం అమ్ముకోవద్దు!

### మండల ప్రత్యేక అధికారి ఎంవి మధుసూదన్,



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారి కార్యాలయం నందు దాన్యం కొనుగోలు సెంటర్ల నిర్వహణ సన్నాహక ఖరీఫ్ సీజన్ సమావేశం గౌరవ మండల ప్రత్యేక అధికారి ఎంవి మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో తహసిల్దారు జి సుధాకర్ గారు వ్యవసాయ అధికారి బి తారా దేవి ఐకెపి- ఎపిఎం.ఎం వెంకటరామారావు పాల్గొని రాబోయే దాన్యం కొనుగోలు సెంటర్ల నిర్వహణ గురించి సూచనలు సలహాలు గిట్టుబాటు ధరలు ఏ గ్రేడ్ రకం 2389 కామన్ గ్రేడ్ 2369 రూపా యలుగా ప్రభుత్వం నిర్ణయించింది రైతులకు అవగాహన కల్పించాలని సెంటర్ల నిర్వహణ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పిఏసిఎస్ సీఈఓ లు కొనుగోలు కమిటీ నిర్వాహకులు అందరూ సెంటర్ల నుండి పాల్గొన్నారు

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఈనెల 24వ తారీకు శుక్రవారం రోజున ఉదయం హైదరాబాద్ ఇందిరపార్క్ వద్ద జరిగే 42% బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్ లో చేర్చాలనే డిమాండ్ తో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . 42 శాతం పైబడి బీసీలకు విద్యా , ఉద్యోగ , స్థానిక మున్సిపల్ సంస్థలలో ఎమ్మెల్యే ఎంపీ స్థానాల్లో మనమెంతో మనకంత వాటాలు సాధించే రాజ్యాంగ పదవులలో రిజర్వేషన్లను సాధించాలని తప్పక 9వ షెడ్యూల్లో చేర్చేంతవరకు ఉద్యమం ఆగేది లేదనే ఉద్దేశంతో అమ్మవారి మహాశక్తి చేతుల్లో ఉన్నటువంటి త్రిశూలం లోని మూడు శూలాలుగా మహా శివుడు లోని మూడో నేత్రంగా ఏర్పడినటువంటి కూటమి రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య ఏఐబిసిఎఫ్ , డాక్టర్ విశారదన్ మహారాజు , టి. చిరంజీవులు ఐఏఎస్ రిటైర్డ్ బీసీఐఎఫ్ , బాలగోని బాలరాజ్ గౌడ్ బీపీఫ్ , నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ లు వారి దూరమైన పదునైన సంకల్పంతో ప్రజాస్వామిక స్వార్థరహిత జ్ఞానవంతమైన ప్రభుత్వాల లాభాపేక్షలకు పదవులకు ఆశపడకుండా బీసీలకు బహుజన్లకే రాజ్యాధికార దిశలో సాధన దిశగా వారి ఆలోచనల లో ఏర్పడినటువంటి దృఢ సంకల్పంతో 90 శాతం ఉన్నటు వంటి బహుజనులకు రాజ్యాధికారం తెచ్చే దిశగా విశ్రమించకుండా ఒక ఉద్యమాన్ని నడిపే దిశలో ఇందిర పార్క్ వద్ద బహిరంగ సభను ఏర్పాటు చేశారు . బీసీ ఎస్సీ ఎస్ మైనార్టీ వర్గాలకు చెందిన వారందరూ వీలు కల్పించుకొని తమ తమ వాహనాలను ఏర్పరచుకొని స్వచ్ఛందంగా రావాలని అన్నారు . ఎక్కడి వారు అక్కడి నుండే తరలివచ్చి సభను దిగ్విజయం చేయాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ములకలపల్లి సంగమేశ్వర రావు బీసీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు , పోడగంటి రాంబాబు బహుజన ఉద్యమ నాయకుడు , కత్తి నెహ్రూ గౌడ్ , పీటల స్వర్ణ కుమార్ , పెరుగు వెంకటరమణ , నర్ల శేషయ్య ముదిరాజ్ , లింగన్న బోయిన లక్ష్మణ్ , భూతం వసంతరావు , మేకల సుగుణ రావు , కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ , భద్ర నాయక్ , గుగులోతు రవీంద్ర నాయక్ , దాసరి శ్రీను , దానం ముత్తారావు గౌడ్ , తీగల రాము , డాక్టర్ చింతకాయల ఆంజనేయులు , వెంగంపల్లి సురేష్ , జగదీష్ తదితరులు పాల్గొన్నారు .







# ఉపాధి పనులు కల్పించాలి...

### -ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి...
### -వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి యత్రా శ్రీనివాసరావు




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యత్రా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కారుమంచి గురవయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ...కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వాలని,భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని,పెంచిన పెన్షన్ ఇవ్వాలని,రెండు లక్షల రుణమాఫీని ప్రతి రైతుకు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు బిజెపి ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నం చేస్తుందని,ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్ లో నిధులు తక్కువ కేటాయిస్తూ తూట్లు పొడుస్తూ ఉందని విమర్శించారు. కూలీల పొట్టకొట్టి,పారిశ్రామికవేత్తల జేబులు నింపడమే మోడీ లక్ష్యం అన్నారు. పేదలను,నిరుపేదలుగా చేసి బ్యాంక్ లకు రుణాలు ఎగగొట్టే వారిని పారిశ్రామికవేత్తలుగా చేసేందుకు మోడీ,అమిత్ షా తీవ్ర కృషి చేస్తున్నారని విమర్శించారు.లౌకిక శక్తులు,దేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక,కర్షక వర్గాలు ఏకమై మతోన్మాద బిజెపిని గద్దె దించాలన్నారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొన్నెకంటి సంగయ్య,మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,మండల నాయకులు కత్తం ఉపేందర్,పొన్నం భాస్కరరావు, మునిగంటి యాదగిరి, కొట్టే రామయ్య,జింక బాలరాజు,గుద్దటి నాగయ్య,గడ్డం రామారావు,గుర్రం చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కడవరకు కమ్యూనిస్టుగానే కాసియా నాయక్

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు
- పెద్ద తండలో ఘనంగా పదో వర్ధంతి వేడుకలు
- స్మారక స్తూపానికి పూలమాలలు వేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

తను నమ్ముకున్న సిద్ధాంతానికి అనుగుణంగానే కాసియా నాయక్ కడవరకు కమ్యూనిస్టు గానే కొనసాగారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద తండాలోని 5వ డివిజన్లో కాసియా నాయక్ 10వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి గిరిజనుల హక్కుల సాధన, ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో కీలక పోరాటాలు చేశారన్నారు. అటువంటి నికార్సైన కామ్రేడ్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. తన వారసులు, సిపిఐ కార్యకర్తలు తను నమ్మిన సిద్ధాంతం కోసం చేసిన పోరాటపటిమ ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీగా ప్రజల పక్షాన పనిచేస్తున్న క్రమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నారు. వాటన్నింటినీ అధిగమిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అలుపెరగని సైనికుడిలా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడకంటి చిన్న వెంకటరెడ్డి జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్,బానోతు రామకోటి , సిపిఐ డివిజన్ నాయకులు గడ్డ , లగుపతి ,బాలాజీ, రావుల శ్రీను, కుటుంబ సభ్యులు హుస్సేన్, హసేన్, రాజు, హస్యానాయక్, భార్య పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పత్తి రైతుకు తీవ్ర నష్టం

### - సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని సీపీయం కార్యాలయంలో బుధవారం చిమట విశ్వనాథం అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో పత్తి రైతులు దళారీల తూకాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అకాల వర్షాలతో అరకొర పండిన పంట దళారులకు అమ్ముకుని నష్టాలు పాలు అవుతున్నారని అన్నారు. వ్యవసాయ అధికారులు వర్షాలతో పాడైన పంటను సందర్శించి నివేదికను ప్రభుత్వానికి సమర్పించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విశ్రాంత్రావు, గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, గుడిమెట్ల బాబు, సండే సత్యం, మిట్టపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలుకు కప్పాస్- కిసాన్ యాప్

**- మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రతి అమ్ముకోవడానికి ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది**

**- స్లాట్ బుక్ చేసేందుకు రైతులు ఆధార్ ఆధారిత పూర్తి వివరాలు ఇవ్వాలి!**

**- పాత్రికేయుల సమావేశంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కోరారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధిర ఎర్రుపాలెం బోనకల్లు రైతు సోదరులందరూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీసీఐ కొనుగోలు సంబంధించిన కపాస్ కిసాన్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఉత్పత్తులను కనీస మద్దతు ధర కు సులభంగా , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమ్ము కోవడానికి ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ యాప్ ద్వారా స్వీయ-నమోదుతో పాటుమార్కెట్‌లో రద్దీని తగ్గించడానికి , క్యూలను నివారించడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతో పాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు. ఈ యాప్ కొరకు ముందుగా ప్లేస్టోర్ నుంచి కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని యాప్‌లో ఆధార్, భూమి రికార్డులు (పట్టాదారు పాస్‌బుక్), పంట రకం, విస్తీర్ణం, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నారు.

పత్తి అమ్మాలనుకుంటున్న మార్కెట్‌ను ఎంచుకుని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి డైరెక్టర్లు తూములూరి నాగేశ్వరరావు అద్దంకి రవికుమార్ రమణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోరంశెట్టి కిషోర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# విత్తనమొక్కజొన్న సాగుచేయు రైతులకు అవగాహన కార్యక్రమం

**వైరా సూర్య ఆర్సి:**

బుధవారం నాడు సోమవారం రైతువేదిక నందు విత్తన మొక్కజొన్న సాగు రైతులకు వైరా డివిజన్ వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ శ్రీ అధ్యక్షతన డివిజన్ స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా వైరా వ్యవసాయ సంచాలకులు కరుణ .మాట్లాడుతూవిత్తన మొక్కజొన్న సాగు చేయు రైతులు ప్రతి ఒక్కరు కూడా ఏజెంట్లనుండి అగ్రిమెంట్ తీసుకొని మాత్రమే విత్తనం మొక్కజొన్న సాగు చేయవలసిందిగా సూచించారు. బయట నుంచివచ్చినటువంటి ఆర్గనైజర్ మరియు ఏజెంట్ల ద్వారా వచ్చినటువంటి విత్తనాలను కొనుగోలు చేయకుండా ఎవరైతే లోకల్ లో తెలిసినటువంటి ఆర్గనైజర్ ఏజెంట్ లు ఉంటాలు ఉంటారో వారిరో వారి ద్వారా మాత్రమే అగ్రిమెంట్ తీసుకొని విత్తన మొక్కజొన్న సాగు చేయవలసిందిగా సూచించారు





లి రైతులందరూ కూడా నీటి వసతి కలిగినటువంటి రైతులు మాత్రమే సమయానుకూలంగా విత్తనాలను విత్తుకోవాలని సూచించాలి ఈ కార్యక్రమం లో వివిధ కంపెనీ ల విత్తన ఎజెంట్లు కూడా మాట్లాడుతూ విత్తన మొక్కజొన్న వేసే రైతులు కి అగ్రిమెంట్ బాండ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియపర్చడం జరిగిందిమరియు ఈ కార్యక్రమంలో భాగంగా పత్తి సాగు చేసినటువంటి రైతులు ప్రతి ఒక్కరు కూడా పంట నమోదు యాప్ లో వారి యొక్క నెంబర్లను అప్డేట్ చేయించుకోవాల్సిందిగా సూచించారు అంతేకాకుండా సిసిఐ కు ప్రతి రైతులు ముందుగా వ్యవస్థాయ విస్తరణ అధికారి వద్ద స్లాట్ బుక్ చేయించుకున్న తర్వాత మాత్రమే పత్తిని ఆయా జీన్నింగ్ మిల్లులకు ఆ తేదిన తీసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పత్తి సాగు చేసినటువంటి రైతులు ప్రతి ఒక్కరు కూడా పంట నమోదు యాప్ లో వారి యొక్క నెంబర్లను అప్డేట్ చేయించుకోవాల్సిందిగా సూచించారు అంతేకాకుండా సిసిఐ కు ప్రత్తి అమ్ముకోవాలనుకున్న రైతులు రైతులు ముందుగా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద స్లాట్ బుక్ చేయించుకున్న తర్వాతనే పత్తిని మిల్లులకు తీసుకోని వెళ్లవలసిందిగా కోరనైనది. ఈ కార్యక్రమంలో కొణిజర్ల, వైరా, ఏన్కూర్ మండల వ్యవసాయ అధికారులు బాలాజీ, నరసింహారావు, మయాన మంజూ ఖాన్. మరియు వైరా డివిజన్ టెక్నికల్ ఏ ఓ అనిల్ వ్యవసాయ విస్తరణ అధికారి మేడ. రాజేష్, సపవత్ సైదులు, పరిటాల వెంకటనర్సయ్య, ఆలూరి వాసంతి రైతులు మేడిశెట్టి కృష్ణ గొల్లపూడి హరినాథ్ బాబు. చింతనిపు మురళీధర్. కొల్లి శ్రీనివాసరావు. హనుమంతరావు, శీలం కృష్ణా రెడ్డి, రంగిశెట్టి రవి, శీలం వెంకటేశ్వర రెడ్డి, శీలం చెన్న కేశవ రెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంఘాల భారీ ర్యాలీ

**-కొమరం భీమ్ దాదా విగ్రహావిష్కరణ**

**-ఆకట్టుకున్న కొమ్ము నృత్యం, వేషదారణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

కొమరం భీమ్ జయంతోత్సవాల సందర్భంగా ఆదివాసీ సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఖమ్మంలో బుధవారం జెడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుండి లకారం ట్యాంక్‌బండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం లకారం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన కొమరం భీమ్ దాదా విగ్రహాన్ని జెఏసి ఛైర్మన్, 9 తెగల సమన్వయ కర్త చుంచు రామకృష్ణ ఆవిష్కరించారు. తొలుత అంబేద్కర్ సెంటర్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రారంభమైన ర్యాలీ పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్, మమత రోడ్ మీదుగా లకారం ట్యాంక్‌బండ్ వరకు సాగింది. ప్రదర్శన అగ్రభాగంలో ఆదివాసీ సంఘాల నేతలు ఉన్నారు. ఈ సందర్భగా ఆదివాసీల కొమ్ము నృత్యం, వేషదారణ అందరినీ ఆకట్టుకుంది. ట్యాంక్ బంద్ వద్ద ఏర్పాటు చేసిన కొమరం భీమ్ దాదా విగ్రహాన్ని జెఏసి ఛైర్మన్ రామకృష్ణ, 9 తెగల సమన్వయ కర్త



ఆవిష్కరించారు. అనంతరం పక్కనే ఉన్న ఎన్‌టిఆర్ పార్కులో వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణతో పాటు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్‌కుమార్, ఏఐడబ్ల్యూసిఏ ప్రధాన కార్యదర్శి పొడుగు సమ్మయ్య తదితరులు మాట్లాడారు. ఎస్‌టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేశారు. కోర్టులపై నమ్మకం ఉందని, త్వరలోనే తమకనుగుణంగా తీర్పు వస్తుందని అభిప్రాయ పడ్డారు. ఎస్‌టి జాబితా నుండి లంబాడీలను తొలగించేంత వరకూ తమ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగులు, విద్యార్థులు, మహిళా సంఘం నాయకులు భారీగా పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సమన్వయంతో పని చేయాలి

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికలలో సమన్వయంతో పని చేసి విజయాలు సాధించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుంబూరు దయాకర్రెడ్డి అన్నారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు గుగులోత్ రూప్లానాయక్, నాగేశ్వరరావు తదితరులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో దయాకర్రెడ్డి సమక్షంలో చేరారు. వీరికి కండువా కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,మంత్రి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను పట్ల ఆకర్షితులై చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికి మంత్రి అండగా ఉంటారని పేర్కొన్నారు. ఎన్నికలు ఏదైనా విజయం కాంగ్రెస్ ది కావాలని అన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, రాజరాంపేట సొసైటీ చైర్మన్ బాలాజీ,చెరువు మాదారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి,కోడలి గోవిందరావు,గోబ్రియా, దుర్గారెడ్డి,ఎర్రబోయిన నరసయ్య,సిత్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కందాళ పర్యటన

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి బుధవారం మండలం లో వివిధ గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. మండలం లోని సదాశివాపురం, భైరవునిపల్లి,పైనంపల్లి, బుద్దారం,నేలకొండపల్లి తదితర గ్రామాలలో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పలువురు ఆశ్వీరదించారు. ఇటీవల మృతి చెందిన,పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం కార్యకర్తలతో ప్రత్యేకంగా మాట్లాడారు...వివిధ సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,నాగుబండి శ్రీనివాసరావు,కోటి సైదారెడ్డి,పెద్దపాక వెంకటేశ్వర్లు,శాఖమూరి సతీష్,నంబూరి సత్యనారాయణ,షేక్ హుస్సేన్,మాదాసు,ఆదాం, కమదన ప్రవీణ్, సొడెపొంగు ప్రశాంత్,మరికంటి రేణుబాబు,అనగాని నరసింహారావు,కిషోర్, లింగం ఎలమంద, రాంబాబు,కాసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కాలేజీల సమస్యలు పరిష్కరించాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినేపల్లి మస్తాన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం సంఘం సమావేశం ను నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక కాలేజీ ప్రహరీగోడ ను నిర్మించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఆధ్యాపకులు పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం లో మెనూను అమలు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలు ను వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఆజయ్,శ్రీకాంత్,గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా EVERY CHILD READS అమలు..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-నెల రోజుల పాటు EVERY CHILD READS కార్యక్రమం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు**
**-1 నుంచి 5వ తరగతి విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయించాలి**
**-భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన EVERY CHILD READS కార్యక్రమం అవగాహనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రతి విద్యార్థి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా EVERY CHILD READS కార్యక్రమం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన EVERY CHILD READS అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా EVERY CHILD READS అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం భారీ ఎత్తున ఖర్చు చేస్తూ మౌళిక వసతులు, అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యా ప్రమాణాల పెంపుదల చాలా కీలకమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగపడుతుందని, మనకు బాగా చదవడం వస్తే గణితం సమస్యలు కూడా సులభంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన EVERY CHILD READS ఉపాధ్యాయులపై భారం పడకుండా జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు.30 రోజుల పాటు ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు.EVERY CHILD READS కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే EVERY CHILD READS కార్యక్రమం విజయవంతంగా అమలు చేయవచ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు.రాబోయే సోమవారం నుంచి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో %జుఎజు౯ జుఙ×ూణ =జూూణూ% కార్యక్రమం ప్రారంభం కావాలని అన్నారు. బుధవారం విద్యార్థుల చదివే సామర్థ్యాలను యధావిధిగా యాప్ లో నమోదు చేయాలని, తప్పుడు వివరాలు ఎట్టి పరిస్థితుల్లో నమోదు చేయవద్దని అన్నారు. EVERY CHILD READS కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.పిల్లలకు ఫోనేటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ చింతకాని మండలంలో కొన్ని పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద EVERY CHILD READS కార్యక్రమం తీసుకుని మంచి ఫలితాలు సాధించామని, జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సోమవారం నుంచి అమలు చేయబోతున్నా మని అన్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ప్రాథమిక తరగతి విద్యార్థులకు రీడింగ్ సెషన్ ఉండాలని అన్నారు. EVERY CHILD READS కోర్సు సంబంధించి ప్రతిరోజు ఎంత నేర్పించాలి అనే అంశంపై షెడ్యూల్ అందిస్తామని దానిని తప్పకుండా అమలు చేయాలని అన్నారు. EVERY CHILD READS సమర్థవంతంగా అమలు చేసేందుకు పాఠశాలలో 20 మంది పిల్లలను ఒక టీచర్ పర్యవేక్షించేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని అదనపు కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ లు, సంబంధిత టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాటేటి లక్ష్మమ్మకు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**ఖమ్మం సూర్య ప్రతినిధి**



ఖమ్మం 47వ డివిజన్ కార్పొరేటర్ మాటేటి అరుణ అత్తమాటేటి నాగేశ్వం రావు మాతృమూర్తి మాటేటి లక్ష్మమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు.వారి పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసీ కృష్ణ,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,కార్పొరేటర్లు తోట గోవిందమ్మ రామారావు,రుద్రగాని శ్రీదేవి ఉపేందర్,నాయకులు మెంతుల శ్రీశైలం,కనకం భద్రయ్య,మాటేటి కిరణ్,రామారావు, ఎర్రాఅప్పారావు, మస్తాన్,సతీష్,మల్లేశం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ సంఘం సభ్యునికి పరామర్శ

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**




ది ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ సంఘం సభ్యుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన సంఘం సభ్యులులిఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంఘం సభ్యుడు మిత్రుడు వెంకటేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూసంఘం యొక్క గౌరవ సలహాదారుడు అదాలత్ నరేందర్ సలహా సూచన మేరకు సంఘం అధ్యక్షుడు నువ్వు నావత్ కిషన్ ఆధ్వర్యంలో సంఘం
సభ్యులుఎస్ కే జానీ పాషా, వెంపటి వెంకటేశ్వర్లు, అంజి బాబు , గిరి , ఆకుల సైదులు ,నామాల నరసింహారావు , గోవింద భద్రం మరియు మిగతా సంఘం సభ్యులందరూ కూడా సభ్యుడు వెంకటేష్ ని పరామర్శించి వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారికి సంఘం తరపున 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగిందిలిఈ కార్యక్రమాన్ని సంఘం గౌరవ సలహాదారులు నరేందర్ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు నువ్వు నావత్ కిషన్ నిర్వహించడం జరిగింది.

# వీధి దీపాలు వెలిగేది ఎప్పుడు..?

## ఏళ్లు గడుస్తున్న పట్టించుకోని అధికారులు..?

## వీధి దీపాలు వెలగక ప్రజలు ఇక్కట్లు..అధికారులు స్పందించాలి..



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం నికి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందనే చెప్పాలి. ఖమ్మం రూరల్ మండలంలో ఏదులాపురం మున్సి పాలిటీ పరిధిలో వెంకటగిరి ఎస్సీ బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగక ఏళ్లు గడుస్తున్న, అధికారులకు పలుమార్లు చెప్పిన పట్టించుకో కపోవ డంతో,ప్రజలు చీకట్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ లో వీధి దీపాల స్తంభాలు అలంకరణ ప్రాయంగా ఉన్నాయని స్థానిక ప్రజలు ఈ సందర్భంగా వాపోతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పర్యవేక్షించాల్సిన స్థానిక అధికారులు వీధి దీపాల వెలుగుల విషయంలో చూసి చూడనట్లు ఉండడం వలన ప్రజలకే చీకట్లో చుక్కలు కనబడుతు న్నాయి. ప్రజలకు మౌలిక వసతులు సదుపాయం కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదనే చెప్పవచ్చు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంకటగిరి పంచాయతీలో గల ఎస్సీ బీసీ కాలనీలో వీధి దీపాలు వెలిగేలా చూడాలని ప్రజలు ఈ సందర్భంగా కోరుతున్నారు.

# కీర్తిశేషులు కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ఆత్మీయ భరోసా



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం రూరల్ మండలం పరిధిలో ఇటీవల మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఈ సాయం అందించారు.గత నెల సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 20 వరకు మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున సహాయం బుధవారం పంపిణీ చేశారు.జలగం నగర్, కేబిఆర్ నగర్, ఆర్టీసీ కాలనీ, పెద్దతండా, వరంగల్ క్రాస్ రోడ్, గుర్రాల పాడు, ఇందిరమ్మ కాలనీ, గుదిమళ్ల,



తెల్దారుపల్లి, మద్దులపల్లి, బారుగూడెం, ఏదులాపురం, సూర్యనగర్, చిన్నతండా, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో మొత్తం 37 కుటుంబాలు లబ్ది పొందాయి.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మరణించిన కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ సాయం



ఏదులాపురం :సూర్య మేజర్ న్యూస్ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఈ సాయం అందించారు.గత నెల సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 20 వరకు మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున సహాయం బుధవారం పంపిణీ చేశారు.జలగం నగర్, కేబిఆర్ నగర్, ఆర్టీసీ కాలనీ, పెద్దతండా, వరంగల్ క్రాస్ రోడ్, గుర్రాలపాడు, ఇందిరమ్మ కాలనీ, గుదిమళ్ల, తెల్దారుపల్లి, మద్దులపల్లి, బారుగూడెం, ఏదులాపురం, సూర్యనగర్, చిన్నతండా, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో మొత్తం 37 కుటుంబాలు లబ్ది పొందాయి.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఓణీల అలంకరణ, పంచెకట్టు వేడుకల్లో పాల్గొని

### -పెద్దపాక హేమవర్షిత - ఆదిత్య ను ఆశీర్వదించిన

### -మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామం లో పెద్దపాక వీరబాబు - దుర్గ ల కుమార్తె హేమవర్షిత కుమారుడు ఆదిత్య చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి పైనంపల్లి సహకార సంఘం చైర్మన్ డాక్టర్.నాగుబండి శ్రీనివాసరావు,కోటి సైదారెడ్డి,వెనంబోయిన శ్రీను,మరికంటి రేణుబాబు, పెద్దపాక వెంకటేశ్వర్లు, గరిడేపల్లి లక్ష్మణ్,మరికంటి శంఖర్,మల్లెబోయిన సైదులు,పెద్దపాక మదారు, కొత్త రాజేష్,పెద్దపాక రవి, ఊటుకూరు గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొత్తగూడెంలో

### -ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వీసీ,విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ

### -ఆధునిక మౌలిక సదుపాయాలతో ప్రతిష్ఠాత్మక ప్రణాళిక

### `CSR నిధుల సమీకరణకు మంత్రి తుమ్మల కృషి



ఖమ్మం (సూర్య బ్యూరో): దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలోవ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సెక్రటేరియట్‌లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు.యూనివర్సిటీ నిర్మాణ ప్రగతిపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు.

**ప్రపంచంలో రెండో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ - కొత్తగూడెం లో**

మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోది మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.

**ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి" - మంత్రి తుమ్మల**

యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌలిక సదుపాయాలతో, భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.విద్యార్థులు, అధ్యాపకులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలు,ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల ద్వారా రూపొందించి, అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు.

**Ph.D. కోర్సులు వచ్చే ఏడాది నుంచే**

ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ (Ph.D.) మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ (Ph.D.) కోర్సులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచే %ూష్ట్ర.ఐ%. కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (%UGC%) తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు."ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు, ఖనిజ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు" అని తుమ్మల విశ్వాసం వ్యక్తం చేశారు.

**CSR నిధులతో ప్రాజెక్ట్ ముందుకు**

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం NMDC, సింగరేణి, కోల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు.వారి %జూ=% ఫండ్ ద్వారా యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా సమన్వయం జరుగుతోందన్నారు.వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక, నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు.అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్‌లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని" అధికారులను ఆదేశించారు.

**300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం**

కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, విద్యా ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు."ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారు. ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది" అని మంత్రి అభిప్రాయపడ్డారు.

**తెలంగాణ విద్యా రంగంలో నూతన యుగానికి నాంది**

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు."భూశాస్త్రం, పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం, వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది.మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షించేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.